క్లుప్తంగా

తాడిపత్రి రూరల్ సీఐగా లక్ష్మీకాంత్‌రెడ్డి



తాడిపత్రి: తాడిపత్రి రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐగా సీ లక్ష్మీకాంత్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ చిన్న పెద్దయ్య శ్రీ సిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతిలో పనిచేస్తున్న సీ. లక్ష్మీకాంత్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు. అంతకు ముందు ఆయన తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ కృపా సుజాత ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రూ. 8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. మూడు రోజుల్లో పనులు పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చామన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్, డీఈ ఇంతియాజ్ అలీ, వార్డు ఇన్‌చార్జ్ బింగిబాబు, సునీల్, కౌన్సిలర్లు శివ, ఫరూక్, నాయకులు హేమలత, పుల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



విద్యార్థులకు సర్టిఫికెట్, నగదు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

శింగనమల: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ సూచించారు. బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న ఆణిముత్యాలుకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు నగదుతోపాటు ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరునాంపల్లెలో వైద్యసేవలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాసులురెడ్డి

యాడికి: తిరునాంపల్లెలో యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలతో పాటు మంచం పట్టిన రోగులు, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. సూపర్‌వైజర్ రాంప్రసాద్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-కేవైసీ చేయించుకోవాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ సోమశేఖర్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ డబ్బు బ్యాంకు ఖాతాలో జమ కావాలంటే ఈ -కేవైసీ ఖచ్చితంగా ఉండాలన్నారు.

యాడికి ఎంఈఓ-2గా ధనలక్ష్మి



యాడికి: మండల విద్యాశాఖాధికారి -2 గా ధనలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గుత్తి ఆర్‌ఎస్‌లోని బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ధనలక్ష్మిని మండలంలోని ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సచివాలయం తనిఖీ

యల్లనూరు: మండలంలోని నిట్టూరు సచివాలయాన్ని తహసీల్దార్ సుమతి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ సచివాలయంలో రెవెన్యూ ఇతర సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం రీ సర్వేపై సమీక్షించారు.

'నాడు- నేడు'పనుల పరిశీలన

యల్లనూరు: కస్తూర్బా బాలికా విద్యాలయంలో రెండో విడత కింద రూ. 90 లక్షలతో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం మండల ప్రత్యేకాధికారి ఫిరోజ్‌ఖాన్ తనిఖీ చేశారు. మండలంలో ఎక్కడెక్కడ నాడు-నేడు పనులు జరుగుతున్నాయని ఎంఈఓ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. యల్లనూరు ఎస్సీ కాలనీలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అంతకు ముందు ఆయన మండల ప్రత్యేకాధికారిగా ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రగతిని పలు శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



గార్లదిన్నె: అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులతో ఆసనాలు వేయిస్తున్న వైద్యసిబ్బంది



తాడిపత్రి పార్కులో ప్రజల యోగాభ్యాసం

గుంతకల్లు: విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులు యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని ఏడీఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. యోగా గురువు చింత మునిస్వామి ఆధ్వర్యంలో వారు ఉద్యోగులతో కలిసి ఆసనాలు వేశారు. పట్టణంలోని శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ గోపాల్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.కృష్ణయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు.

గుంతకల్లు రూరల్: క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహిదా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలోనూ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగసముద్రం అంగన్‌వాడీ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ షాహిదా పిల్లలకు చిన్నప్పటినుండే యోగాపై అవగాహన కల్పించారు.

గుత్తి: యోగా దిన చర్యలో భాగం కావాలని యోగా మాస్టర్ కృష్ణ ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు. పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ సూరయ, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు రితీష్, రాజేష్, అధ్యాపకులు పాల్గొన్నారు. కోటలోని పురావస్తు శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. పురావస్తుశాఖ అధికారి బాలకృష్ణారెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, హరినాథ్, కృష్ణయ్య, పురావస్తు శాఖ సిబ్బంది కృష్ణ చైతన్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఏడీజే కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి హరిత యోగా ప్రాముఖ్యతను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్ బాబు, తాడిపత్రి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఏపీపీ బుసా సుధీర్‌రెడ్డి, ఏజీపీ తిమ్మారెడ్డి, ఏడీజే కోర్టు సూపరింటెండెంట్ పార్థసారథి, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల సూపరింటెండెంట్లు మునెమ్మ, గీత వరలక్ష్మి, యోగా మాస్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు సునీత పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం సిద్దరాంపురంలో ఉపాధి కూలీలతో కలసి సిబ్బందితో యోగా ఆసనాలు వేశారు. బధిరుల పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో, బీకేఎస్ జెడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా ఏపీఎం శ్రీదేవి, మండల డాక్టర్ స్వాతిలక్ష్మి, ఆర్డీటీ బధిరుల పాఠశాల హెచ్‌ఎం ఎర్రిస్వామి, బీకేఎస్ పాఠశాల హెచ్‌ఎం వసుంధర, పీడీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ షమీన్‌తాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం అన్ని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాపై అవగాహన కల్పించడంతోపాటు యోగా ఆసనాలు వేయించారు.

యాడికి: యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం పొందవచ్చని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారంస్థానిక చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన యోగా గురువు గరిడి శివన్న పలు ఆసనాలపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం విజయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగరాజు,వార్డు మెంబర్‌లు రామచంద్ర, శ్రీధర్, బాల పెద్దయ్య, నాయకులు కోట చౌదరి, శ్రీరాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ధ్యాన కేంద్రం గురూజీ టంగుటూరి సౌమ్య, సీనియర్ న్యాయవాది ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్కులో బుధవారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. మార్నింగ్ వాకర్స్‌ను సీనియర్ న్యాయవాది ప్రతాపరెడ్డి , వాసవీక్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ శాలువలతో సన్మానించారు. కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపల్ కార్యాలయంతోపాటు పలు ప్రభుత్వ ,ప్రయివేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో యోగా దినోత్సవం జరిగింది.

శింగనమల: మండంలోని శింగనమల, తరిమెల, నలకంచెరువు, పెరవలి, సీ.బండమీదపల్లి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా. తరిమెల జడ్పీ హైస్కూల్ నందు ఆయుర్వేద వైద్యులు మాధవి, హెచ్‌ఎం వెంకన్న, ఆయుష్ సిబ్బంది తిరుపతయ్య, శివనాగమణి, సర్పంచ్ ఓబిలేసు విద్యార్థులతో ఆసనాలు వేయించారు.

గుంతకల్లుటౌన్: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఓ మంత్రమని గుంతకల్లు జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జి జి.మంజుల పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ ట్రైనర్ చింతామునిస్వామి కోర్టు అధికారులు, సిబ్బంది, న్యాయవాదులకు యోగాసనాలు నేర్పించారు. అలాగే మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ మల్లికార్జునతో పాటు ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ శకుంతలతో కలిసి ఆసనాలు వేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రైల్వే ఆర్‌పీఎఫ్ ఎస్‌ఐ ప్రసాద్, టీసీ పురుషోత్తం యోగాసనాలు నేర్పించారు. ప్రిన్సిపల్ సాలాబాయి, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు శివప్రసాద్, నాగమణి పాల్గొన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చందమామ స్కూల్‌లో యోగా డే నిర్వహించారు. యోగా ట్రైనర్ పద్మ,ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు త్రిస్లాబన్సాలీ, రేణుశ్రీ, ప్రిన్సిపల్ రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో యోగా డే నిర్వహించారు.

గుత్తి రూరల్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వన్నేదొడ్డిలోని ఎన్టీపీసీ పవర్ గ్రిడ్‌లో ఉద్యోగులతో మాస్టర్ కృష్ణయ్య యోగాసనాలు వేయించారు. ఎన్టీపీసీ అధికారులు చారీ, చంద్రమోహన్‌రెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

పామిడి: యోగాను క్రమం తప్పకుండా పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పామిడి ఆయుష్ వైద్యాధికారి కృష్ణవేణి, యోగా ట్రైనీ సంధ్యదత్త్ అన్నారు. బుధవారం ఆయుష్ వైద్యాధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్మణ్, విశ్వనాథ్, రవిబాబు, జోజోడే కుమార్, అడ్వకేట్ ఎస్ రఘునాథ్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

30న చలో విజయవాడ

గుంతకల్లు రూరల్: ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. బుధవారం మండలంలోని దోనిముక్కల, మల్లేనిపల్లి, పులగుట్టపల్లిలో సీపీఎం నాయకుల బృందం రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు బీ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్

యాడికి: స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం విజయమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి అందించినట్లు కెనరా బ్యాంకు అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఎంఈఓ-2 ధనలక్ష్మి క్విజ్‌ను పర్యవేక్షించారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఆర్బీఐ ఆల్ ఇండియా స్కూల్ క్విజ్-2023 పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి హెచ్‌ఎం వసుంధర తెలిపారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఎంఈఓ రాముడు, పెద్దవడుగూరు ఎస్‌బీఐ మేనేజర్ ప్రణీత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ పశుబీమా రైతులకు వరం

గుంతకల్లు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశుబీమా పాడి రైతులకు ఓ వరం లాంటిదని పశుశాఖ జేడీ డాక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గుంతకల్లులోని రైతు శిక్షణ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ పశుబీమాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జేడీ, ఉరవకొండ డీడీ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పశువులు మృతి చెందితే పశుబీమా పథకం కింద ప్రభుత్వం నాటి పశువులకు రూ.15 వేలు, జాతి పశువులకు రూ.30 వేల నుంచి రూ.1.2 లక్షల వరకూ పరిహారం అందిస్తుందని తెలిపారు. గొర్రెలు, మేకలు, పందులు తదితర వాటికి రూ.6 వేల వరకూ పరిహారం అందుతుందన్నారు. పశుశాఖ గుంతకల్లు ఏడీ వెంకటేశ్వర్లునాయక్, పశువైద్యులు డాక్టర్ కే.రంగస్వామి, డాక్టర్ మహేష్, డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, డాక్టర్ పీ.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పక్కాగా చేపట్టండి



గుంతకల్లు రూరల్: మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు

గుంతకల్లు రూరల్: వచ్చే నెల 1 నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు అధికారులకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల స్పెషలాఫీసర్‌గా నియమితులైన మధుసూదన్‌రావు గుంతకల్లు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో వెంకటరమణప్పతో కలిసి అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి సచివాలయంలో 9 సర్వీసులను ప్రారంభిస్తున్న నేపథ్యంలో దానిపై అధికారులు, సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో సంసిద్ధం కావాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

గార్లదిన్నె: అర్హులందరికీ పథకాలు అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలు అమలుపై మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. అనంతరం యర్రగుంట్లలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఎంపీడీఓ తేజోత్స్న, అధికారులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని 11వ సచివాలయ పరిధిలోని 22,23వ వార్డుల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరించారు.

పుట్లూరు: ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించడంతో పాటు సకాలంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఓబుళమ్మ అన్నారు. బుధవారం మండలంలోని అరకటివేముల గ్రామ సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం నాడు-నేడు పనుల పరిశీలన, ప్రభుత్వ గృహ నిర్మాణాల పురోగతిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆరా తీశారు. అనంతరం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయిలో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానంద రెడ్డి, ఎంఈఓ శ్రీదేవి, డాక్టర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక నోడల్ అధికారి విజయలక్ష్మి ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రగతి నివేదికను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్ బాషా, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, ఎంఈఓ రవినాయక్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నార్పల: ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థునులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం-4ను పరిశీలించారు. ఎంపీడీఓ దివాకర్, పాఠశాల హెచ్‌ఎం నవీదా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పల్లె బాలకృష్ణ, ఎంపీటీసీ శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రి: రూరల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024కు డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీలో చేరగోరే విద్యార్థులు వారి ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఈ నెల 24లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 26 నుంచి 30 వ తేదీ లోగా వెబ్ ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుందని, జూలై 3న సీట్ల కేటాయింపు, 4 న తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు 9090500488, 7989665675, 9985229288, 6301810254, 8074793679 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి

తాడిపత్రి టౌన్: గతేడాది దరఖాస్తు చేసుకున్న రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని రైతు సంఘ నాయకులు రాజారామిరెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు.

కుష్టు నిర్మూలనకు కృషి చేయండి

బుక్కరాయసముద్రం: కుష్టు నిర్మూలకు కృషి చేయాలని మండల డాక్టర్ స్వాతి లక్ష్మి వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో కుష్టు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతిలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జూలై 16 వరకూ కుష్టుపై ఇంటింటా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మోహన్, పీహెచ్‌ఎన్ చెన్నమ్మ, లెప్రసీ నోడల్ అధికారి ఈశ్వరమ్మ, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ధనుంజయ, ఆనంద్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: చెర్లోపల్లిలో ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఎర్రిస్వామి ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ వ్యాధి నయం కాలేదు. తీవ్ర మనస్తాపం చెందిన అతడు మంగళవారం రాత్రి గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఈఓ-2గా రామగోవిందరెడ్డి

తాడిపత్రి టౌన్: తాడిపత్రి ఎంఈఓ -2 గా రామగోవిందరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనను ఎంఈఓ నాగరాజు, ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది అభినందించారు.

ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ

తాడిపత్రి టౌన్: స్థానిక రోటరీ క్లబ్‌లో 6 నెలల పాటు సాగిన ఉచిత కుట్టు శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు షాకీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శిక్షణలో ప్రతిభ కనపరచి మహిళలకు ప్రొత్సాహక బహుమతులు, టేపు ,కత్తెర అందజేశారు. క్లబ్ సభ్యులు పెద్దమద్దిలేటయ్య, బాలసుబ్రమణ్యం, రఫీ, అనిల్, కిషోర్, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎర్రమట్టి తరలిస్తే చర్యలు

శింగనమల: మండలంలోని నాగులగుడ్డం దగ్గర కొండగుట్ట నుంచి ఎర్రమట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని అనంతపురం ఆర్‌డీఓ మధుసూదన్ హెచ్చరించారు. నాగులగుడ్డం దగ్గరలోని కొండ గుట్ట నుంచి ఎర్రమట్టి తరలిస్తున్నారని సమాచారం రావడంతో బుధవారం ఆర్‌డీఓ, తహసీల్దార్ పరిశీలించారు. ఎర్రమట్టి తరలిస్తున్న గుట్టను పరిశీలించి, నాగులగుడ్డంలో ప్రజలతో మాట్లాడారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీ

పామిడి: పట్టణంలోని డాబాలు, హోటళ్లు, లాడ్జీలలో బుధవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా సీఐలు కిరణ కుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎస్ఐలు షేక్ చాంద్ బాషా, రామకృష్ణారెడ్డి పలు విషయాలపై అవగాహన కల్పించారు.

10 మంది బైండోవర్

తాడిపత్రి: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న చిన్నపొడమలకు చెందిన ముగ్గురు, పెద్ద పొలమడ గ్రామానికి ఏడుగురు ట్రాక్టర్ యజమానులను బుధవారం రూరల్ ఎస్ఐ మహమ్మద్ గౌస్ తహసీల్దార్ మునివేలు వద్ద బైండోవర్ చేయించారు. ఇకపైన ఎవరైనా పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ హెచ్చరించారు.

వ్యక్తి అదృశ్యం



గుత్తి: పట్టణంలోని ఆచారి కాలనీకి చెందిన వరప్రసాద్ ఆచారి అదృశ్యమయ్యాడు. వివరాలు... వరప్రసాద్ ఆచారి ఈనెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం బాధితుడి భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

గ్రంథాలయం తనిఖీ

పుట్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకుల సంఖ్య, గ్రంథాయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక పాఠకులతో మాట్లాడారు. స్థానిక గ్రంథాలయాధికారి జయరాములు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్ : స్థానిక గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ తనిఖీ చేశారు. పని వేళలు, పుస్తకాల వివరాలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. సభ్యత్వం పెంచాలని, గ్రంథాలయ సెస్ పూర్తిగా వసూలు చేయాలని గ్రంథాలయాధికారి రవికుమార్ నాయుడును ఆదేశించారు.

తోపుడు బండ్లపై దాడులు

తాడిపత్రి: పట్టణంలోని యల్లనూరు రోడ్డు, పుట్లూరు రోడ్డు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తోపుడు బండ్లపై టిఫిన్లు, బజ్జీలు, చికెన్ పకోడా విక్రయిస్తున్న వారిపై బుధవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రన్ దాడులు నిర్వహించారు. వ్యాపారుల వద్ద ఉన్న నూనెను పారబోయించారు.

పది రోజుల్లోపు నీటి సమస్య పరిష్కరిస్తాం

గుంతకల్లుటౌన్: కొత్త సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌కు సంబంధించిన ఫిల్టర్ బెడ్స్‌లో ఫిల్టర్ మీడియా మార్పు పనులతో నీటి సరఫరాలో అంతరాయం జరిగిందని, పదిరోజుల్లోపు ఈ పనులన్నీ పూర్తి చేసి యథావిధిగా నీరు సరఫరా చేస్తామని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం కమిషనర్ తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఫిల్టర్ మీడియాను ఐదేళ్ల నుంచి మార్చకపోవడంతో నీటి శుద్ధి సరిగ్గా జరగట్లేదని నిపుణులు గుర్తించారన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీల సూచన మేరకు ఫిల్టర్‌మీడియా మార్పు పనులకు యుద్ధప్రాతిపదిన చర్యలు చేపట్టామని చెప్పారు. పదిరోజుల్లోపు పనులు పూర్తవుతాయని, తదనంతరం గతంలో మాదిరిగానే నీటిని సరఫరా చేస్తామని ఆయన వెల్లడించారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న శివారుకాలనీలకు ట్యాంకర్లను పంపుతున్నామన్నారు. ప్రజలు నీటిని కాచి వడబోసి తాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమృత్ ఫేస్-1,2 నిధులు రూ.25 కోట్లతో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్(ఎస్‌టీపీ)తో పాటు శివారుకాలనీలకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయనున్న పైప్‌లైన్, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని పబ్లిక్‌హెల్త్ అధికారులకు సూచించామన్నారు. మున్సిపల్ ఈఈ ఎన్.ఈశ్వరయ్య, డీఈ హేమచంద్ర, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవ్విపోదురుగాక..!

- రోడ్డు ప్రమాదానికి గురైన ద్విచక్రవాహనాలను స్టేషన్‌కు తరలించకుండా వదిలేసిన పోలీసులు
- వాహనాలను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు



రోడ్డుపైనే ద్విచక్రవాహనాలను వదిలేసిన దృశ్యం (ఫైల్)

పుట్లూరు: రోడ్డు ప్రమాదానికి గురై కేసు నమోదైన వాహనాలను విధిగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తరలించి భద్రపరచాలి. అయితే పోలీసులు వాహనాలను సంఘటనా స్థలంలోనే వదిలేయగా, వాటిని దొంగలు ఎత్తుకెళ్లారు. వివరాలు.. పుట్లూరు మండలం ఏ.కొండాపురం సమీపంలో తాడిపత్రి-అనంతపురం ప్రధాన రోడ్డుపై రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. తాడిపత్రి నుంచి నార్పలకు మల్లికార్జున, మనోహర్ స్కూటీ (ఏపీ04ఏజీ2818)పై వెళుతుండగా అరకటివేములకు చెందిన కొండయ్య సూపర్ స్ప్లెండర్ (ఏపీ39జేపీ8469)పై వస్తూ ఢీ కొన్నాడు. బాధితుల పిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు సంఘటనా స్థలం నుంచి ద్విచక్రవాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించకుండా దాదాపు 25 రోజుల పాటు అలాగే వదిలేశారు. అనంతపురం-తాడిపత్రి ప్రధాన రోడ్డుపై పడి ఉన్న ఈ వాహనాలను గత నెల 30న గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు సమాచారం. బాధితులు తమ ద్విచక్రవాహనాలను తిరిగి ఇవ్వాలని పోలీసులను ఆశ్రయించగా చోరీ విషయం బయటకు వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు ద్విచక్రవాహనాలను వెతికే పనిలో పడ్డారు.

గుత్తి రూట్‌కు అదనపు బస్సులు నడపాలి

గుంతకల్లుటౌన్: గుత్తిలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు గుంతకల్లు నుంచి వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం అదనపు ఆర్డినరీ బస్సులను నడపాలని కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ గణేష్ విద్యార్థి సంఘాల నాయకులు, ఆర్టీసీ అధికారులతో కలిసి చర్చించారు. అదనపు బస్సుల ఏర్పాటు, సయమానికి బస్సులను నడిపే విధంగా చర్యలు చేపడుతామని ఆర్టీసీ డీఎం నారాయణ స్వామి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రమేష్, పట్టణ కార్యదర్శి వెంకటేష్, నాయకులు భీమేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.